శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది



**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ ముందుకు సాగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం వీపీఆర్ కార్యాలయంలో టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. కొడవలూరు మండలం నార్తు రాజుపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త షేక్. ఆయేషా మార్చి 16వ తేదిన కోవూరు సమీపంలో ఆటోలో ప్రయాణిస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై మృతిచెందారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు టీడీపీ పార్టీ మంజూరు చేసిన 5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు టీడీపీ పార్టీ అండగా ఉండడమే కాకుండా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇంప్రుమెంట్ రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీశివసాయి కళాశాల విద్యార్థిని నబిలాబాను



**కలువాయి జూన్ 18 ప్రభాతవార్త** కలువాయిలోని శ్రీ శివసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని ఇంటర్మీడియట్‌లో ఇంప్రుమెంట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్పులు సాధించింది. ఎస్‌డి,నబిలాబాను ,ఎంపిసి ( ఇంగ్లీషు మీడియం ) 470 మార్కులకు 465 మార్కులు సాధించింది. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిఫాల్స్ అద్యాపకులు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ అద్భుత విజయానికి కారణమైన ప్రిన్సిఫల్స్‌కు అద్యాపకులకువిద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**బుచ్చి జూన్ 18 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం చేస్తున్నారని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు. మండలంలోని దామరమడుగు జడ్‌పి హైస్కూల్‌లో విపిఆర్ ఫౌండేషన్ నిధులు 30 లక్షలతో నిర్మించిన నూతన తరగతిగదులను ఎమ్మెల్యే గురువారం ప్రారంబించారు. అంతకు ముందు దామరమడుగు పల్లిపాళెం వద్ద 17 లక్షలతో నిర్మించిన శ్లాబ్ కల్వర్ట్ ,10 లక్షలతో మంజూరైన సిసిరోడ్డు,జలజీవన్ మిషన్ నిదులు 7 .68 లక్షలతో చేపట్టిన పైపు లైన్లు తాగునీటి కుళాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌బాబు విద్యార్థులకు ఎన్నో ఆధునిక వసతులతో విద్యాబోధన కల్పిస్తున్నారని అన్నారు. డొక్కా సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యహ్న బోజనాన్ని అందిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నతశిఖరాలు అదిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను నిలపాలని అన్నారు. నాకు 2016 నుండి విద్యార్థులతో ఎంతో అనుబంధం ఉంది. 2016లో విపిఆర్ విద్యను ప్రారంభించారని అన్నారు. గడిచిన పదేళ్ళుగా వందలాది మంది నిరుపేద పిల్లలకు ఇంటర్ నేషనల్ స్టాండెడ్స్‌తో విద్యను అందిస్తున్నామని అన్నారు. దామరమడుగులో కాలువల పూడికతీత, గ్రావెల్‌రోడ్లు అభివృద్ధి, కోవూరు కాలువ మరమ్మత్తులు మొత్తం 40.10 లక్షలతో చేపట్టామని అన్నారు. ఈనెలాఖరులో రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ ద్వారా నగదు జమ కాబోతుందన్నారు. జులై మూడో వారంలో తల్లికి వందనం పథకం ద్వారా నగదు జమ కాబోతుందన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరు ఉచితంగా బస్సు ప్రయాణం చేయబోతున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూనియర్ కాలేజికి కొండా చంద్రమోహన్ డోనేషన్ 15 లక్షలు ఇస్తున్నారని ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పాఠశాలను దగ్గరుండి బాద్యత తీసుకొని చేపట్టిన స్థానిక సోమారెడ్డి మల్లికార్జునరెడ్డి,సోమారెడ్డి శ్రీనివాసులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతర ఆమె అరుంధీయవాడలో జరిగే మాతమ్మ తల్లి ఉత్స వాలలో పాల్గోని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య , బుచ్చి రూరల్ బ్యాంకు అద్యక్షులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, రూరల్ అద్యక్షులు జగదీష్, శేషయ్య, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు,ఆర్ఐ శాంతి, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, నీటి సంఘం అద్యక్షులు రమణారెడ్డి, కూటమి నాయకులు పాల్గోన్నారు.

## రెండేళ్ళ పాలనలో కావలి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాం

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి





**కావలి, జూన్ 18 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ పాలనలో కావలి నియోజకవర్గం అభివృద్ధికి ఎటువంటి తావు లేకుండా ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు అయిన సందర్భంగా స్థానిక దొడ్ల మనోహర్‌రెడ్డి నారాయణ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎలా ఆపలేరో కావ్య క్రిష్ణారెడ్డి నిజాయితీని ఎవరూ ప్రశ్నించలేరని తెలిపారు. తాను వేసిన దారిలో పదిమంది నడవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అభివృద్ధి విషయంలో వైసిపి పేతలకు సవాల్ విసిరారు. అధికారులు పార్టీ నాయకులు, సహాయ సహకారాలతో కావలి నియోజకవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబుల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి తెలిపారు. అనంతరం సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు జయంతిబాబు, జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, జనసేన కావలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ అలహరి సుధాకర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి కుమార్ యాదవ్, ఆర్డీఓ ఎలీషాబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, ఏడిఏ నాగరాజు, ఎంవిఐ సుందర్‌రావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా బారాషహీద్ దర్గా రొట్టెల పండుగను నిర్వహిస్తాం : మేయర్



**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చుకొన్న నెల్లూరు బారాషహీద్ దరాగ రొట్టెల పండుగ ఈ ఏడాది నిర్వహణను అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించనున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత తెలియజేశారు. ఈనెల 26న నుంచి ఐదు రోజులు పాటు జరగనున్న బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాటు పనులను నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో కలసి మేయర్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర పట్టణ పురపాలకశాఖా మంత్రి డాక్టర్ పి.నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో బారాషాహీద్ దర్గా ప్రాంగణం అంతా అధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని పండుగను పూర్తి స్థాయిలో విజయవంతంచేస్తామని తెలిపారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపటటనున్నట్లు తెలిపారు. పండుగ సందర్భంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం గుడ్డసంచులు, కాగితపు సంచులు ఇతర పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన రొటెటల పండుగ నిర్వహనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ ట్రాఫిక్, నియంత్రణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పండుగకు విచ్చేసే ప్రతి భక్తుడు పరిశుభ్రతను పాటిస్తూ నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ దినేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ శేషగిరిరావు, సిటిప్లానర్ రఘునాథరావు, శానిటేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల వాస్తవ పరిస్థితులపై సమగ్ర అధ్యయనం

- డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా
- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా
- బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి వినతిపత్రాల స్వీకరణ



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 18, ప్రభాతవార్త :** బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేపట్టి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తోందని ఆ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా గురువారం నెల్లూరులో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి వివిధ శాఖల అధికారుల నుంచి జిల్లాలోని బీసీ జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. బీసీలకు సంబంధించిన గణాంకాలు, రికార్డులు, ఇతర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి కమిషన్‌కు అందజేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులతో సమావేశమైన రాజీవ్ రంజన్ మిశ్రా వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

❖ ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు వివిధ అంశాలపై వినతి పత్రాలను కమిషన్ చైర్మన్‌కు అందజేశారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుంచి అందుతున్న సూచనలు, వినతులను పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డీపీవో వసుమతి, డీఈవో ఆర్. బాలాజీ రావు, ఇతర జిల్లా స్థాయి అధికారులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు కార్పోరేషన్ డీలిమిటేషన్ పై హైకోర్టు స్టే

- ఇష్టాను సారంగా డివిజన్ల పునర్విభజన - ప్రజల ఆకాంక్షమేరకే హైకోర్టును ఆశ్రయించాం - ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి



**నెల్లూరు,జూన్18 ప్రభాతవార్త–విద్య** ప్రజా ఆకాంక్షలను కాపాడటంలో భాగంగా అసంబధంగా జరిగిన నెల్లూరు కార్పోరేషన్ డీ లిమిటేషన్ పై నేడు హైకోర్టు స్టే విధించటం అధికారులకు చెంప పెట్టు లాంటిదని తూరు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా పార్టీ నెల్లూరు నగర ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. నెల్లూరు కార్పోరేషన్‌లో 54 డివిజన్లు ఉన్నాయన్నారు. దీనిని 70కి పైగా డివిజన్లతో పునవిర్వభజనను పూర్తి అసంభద్దంగా , అస్త వ్యస్తంగా , ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టి తయారు చేశారన్నారు. అనేక మంది ప్రజలు, డివిజన్ల నాయకులు వారి వారి వినతులను తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. తాము కూడా అనేక మార్లు అధికారులను కలిసినగా ఉపయోగం లేకుండా పోయిందని, ప్రజల ఆకాంక్ష మేరకు సీనియర్ న్యాయవాదులతో చర్చించి, అనేక మంది న్యాయ నిపుణులతో మాట్లాడి చిరవరి ఈ అంశాన్ని హైకోర్టు దృష్టికి తాము తీసుకు వెల్లడం జరిగిందన్నారు. తమ వాధనలతో ఏకీభవించిన హైకోర్టు తక్షణం డీ లిమిటేషన్ ప్రక్రియను నిలుపుదల చేయ్యాలని ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. ఇది తమ వైకాపా పార్టీ సాధించిన విజయమని, ఇటువంటి తీర్పులు వచ్చినపుడే ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజలతో చర్చించి డివిజన్ల పునర్విభజనను పూర్తిచేయ్యాలని కోరారు.

## పేదల పాలిట వరం సీఎం సహాయనిధి

- సిఎంఆర్ఎప్ చెక్కుల పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట వరంగా పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే కాకుండా మానవతా దృక్పథంతో కూడా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు నెల్లూరు నగరంలోని విపిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి కోవూరు నియోజకవర్గంలో 25 విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశామన్నారు. అనారోగ్య కారణాలతో బాధపడి ఆర్థిక ఇబ్బందులు కలిగిన వారికి ముఖ్యమంత్రి ఇంటి పెద్దలాగా, ఆత్మ బంధువులాగా సీఎం సహాయనిధితో అండగా నిలువడం అభినందనీయమన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 900 మందికి దాదాపు రూ.10.5 కోట్ల మేర సీఎం సహాయనిధి అందజేశామన్నారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా 138 మందికి దాదాపు రూ.2 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా అత్యవసర సహాయం అందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు గారు నిరుపేదలకు ఆపన్నహస్తం అందజేస్తున్నా రన్నారు. అనారోగ్యబారిన పడి ఆర్థికంగా ఇబ్బందుల పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు. విడవలూరు మండలం వరిణి గ్రామానికి చెందిన ముక్కు భానుచంద్రకు ఇటీవల విద్యుత్ షాక్ గురై అంగవైకల్యం కలిగిందన్నారు. వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.6 లక్షలను ముఖ్యమంత్రి మంజూరు చేసి ఆదుకున్నారన్నారు. నెల రోజుల్లో ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భీమా చెక్కులను రూ.5 లక్షల చొప్పున అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 8 మందికి ప్రమాద బీమా చెక్కులను అందజేయడం జరిగిందన్నారు .పేదల పట్ల సిఎం చంద్రబాబు చేస్తున్న సహాయానికి కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా భానుచంద్రతో పాటులబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తమకు కష్టకాలంలో ప్రభుత్వం నుండి సిఎంఆర్ఎఫ్ సహాయం అందచేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, వేమిరెడ్డి దంపతులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 18, ప్రభాతవార్త** ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్ కుమార్‌లతో కలిసి ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల గ్రీవెన్స్ ను కలెక్టర్ నిర్వహించారు. పలువురు ఉద్యోగులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను ఓపికగా ఆలకించిన కలెక్టర్, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

❖ అలాగే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ** ఈ గ్రీవెన్స్‌లో అందిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

❖ ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, డిసిఓ గుర్రప్ప, డిటిసి చందర్, డీఎంఅండ్ హెచ్‌ఓ సుజాత, ఉద్యాన శాఖ డిడి సుబ్బారెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం షమీమ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆదురుపల్లిలో భారీగా అక్రమ యూరియా నిల్వలు సీజ్

- రూ.12.89 లక్షల విలువైన స్టాక్ గుర్తింపు



**చేజర్ల, జూన్ 18, ప్రభాతవార్త** చేజర్ల మండలం ఆదురుపల్లి గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన భారీ యూరియా నిల్వలను అధికారులు గురువారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ అక్రమ నిల్వలు బయటపడ్డాయి. అధికారుల కథనం ప్రకారం.. ఆదురుపల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ ఏజెన్సీస్ ఎరువులు, పురుగుల మందుల దుకాణంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ షేక్ సుభాని ఏవో పి.వేణుగోపాల్‌రావు, స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి హిమబిందు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎరువుల దుకాణంలో రికార్డులకు, అక్కడ ఉన్న నిల్వలకు పొంతన లేకపోవడాన్ని అధికారులు గమనించారు. ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి కంటే అదనంగా ఉన్న 1,423 యూరియా బస్తాలను అధికారులు గుర్తించారు. పట్టుబడిన ఈ అదనపు స్టాక్ విలువ మార్కెట్ ధర ప్రకారం రూ.12,89,847 ఉంటుందని అధికారులు నిర్ధారించారు. నిబంధనలు ఉల్లంఘించి, అక్రమంగా ఎరువులను నిల్వ ఉంచినందుకు గాను సదరు శ్రీ వీరాంజనేయ ఏజెన్సీస్‌పై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రైతులకు ఇబ్బంది కలిగించేలా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. వ్యవసాయశాఖ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు వీడ్కోలు కార్యక్రమం



**సంగం జూన్ 18 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నుండి ప్రాథమిక పాఠశాలకు 1 వ తరగతి విద్యార్దులను పంపించే క్రమంలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్ నందు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్ సుగుణమ్మ, ఆయా లక్ష్మీ, పాఠశాల ఆయా, విద్యార్దులు పాల్గొన్నారు.

## నిడుముసలి గ్రామంలో ఘనంగా గ్రామసభ

**– ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం– ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ మురళి, ఆర్ఐ శ్రీకాంత్**




**ఇందుకూరుపేట, జూన్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిడుముసలి గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామసభను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సమగ్ర అభివృద్ధి, స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సభకు గ్రామానికి చెందిన ప్రజలు, రైతులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందుకూరుపేట మండల తహశీల్దార్ (ఎమ్మార్వో) మురళి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శ్రీకాంత్ హాజరయ్యారు.ఇతర స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఈ సభలో ప్రజలు తమ వార్డుల్లోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నిడుముసలి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల మరమ్మతులతో పాటు అర్హులైన వారికి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని గ్రామస్తులు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.

**– అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మార్వో మురళి** ఈ సందర్భంగా తహశీల్దార్ మురళి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి అందాలనే లక్ష్యంతోనే ఈ గ్రామసభలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. నిడుముసలి గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రెవెన్యూ శాఖ నిరంతరం పనిచేస్తుందని, ప్రజలు సమర్పించిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**– పారదర్శకంగా సేవలందిస్తాం: ఆర్ఐ శ్రీకాంత్** అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూముల రక్షణతో పాటు లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉండి సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామస్తుల నుంచి వచ్చిన వినతులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, విలేజ్ రెవెన్యూ అధికారులు (విఆర్ఓలు), వార్డు సభ్యులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, నిడుముసలి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభకు వచ్చిన అర్జీలన్నింటినీ రికార్డు చేసి, తదుపరి చర్యల కోసం సంబంధిత శాఖలకు పంపుతామని అధికారులు వెల్లడించారు.

## ముదివర్తిపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం ప్రతిభావంతులకు సన్మానం

**– పదో తరగతిలో 550కి పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు సత్కారం**
**– ముగ్గురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ సీట్లు కైవసం**



**ఇందుకూరుపేట, జూన్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముదివర్తిపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2025- 26 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ పరీక్షల్లో 550కి పైగా అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటిన ఐదుగురు ప్రతిభా వంతులైన విద్యార్థులకు బుధవారం నాడు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సిహెచ్ చరణ్మయి, సిహెచ్ చశ్మిత, వై. వీరేంద్ర షణ్ముఖ్, ఎస్‌కె. అఫ్జల్, ఎం. జ్యోతికలను ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను (మెమెంటోలు) అందజేశారు. విద్యార్థుల ఈ అద్భుత విజయానికి కారకులైన వారి తల్లిదండ్రులను సైతం వేదికపైకి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందించారు.

**ఉపాధ్యాయుల నగదు బహుమతులు ట్రిపుల్ ఐటీ సీట్ల పంట** ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు తమ సబ్జెక్టులలో అత్యధిక మార్కులు సాధించి రికార్డు సృష్టించినందుకు గాను, ఆయా సబ్జెక్టుల ఉపాధ్యా యులు విద్యార్థులకు తమ సొంత నిధులతో నగదు బహుమతులను అందించి ప్రోత్సహించారు. కాగా, ఈ ఐదుగురు విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం విశేషం. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల నుండి ఒకేసారి ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు కైవసం చేసుకో వడం పట్ల ఉపాధ్యాయులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.

**జూనియర్లకు ఆదర్శంగా నిలవాలి: ప్రధానోపాధ్యాయిని ఎన్. విజయ భార్గవి** పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎన్. విజయ భార్గవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, బోధనతో పాటు విద్యార్థుల కష్టపడే తత్వమే ఈ రోజు ఈ విజయానికి కారణమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి ధీటుగా విద్యాబోధన అందుతోందని అనడానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. సన్మానం పొందిన విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గెలుపులో ఉపాధ్యాయుల పాత్ర మరవరానిదని కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న జూనియర్ విద్యార్థులు కూడా ఇదే పట్టుదలతో చదివి, తమకంటే మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఘన విజయ ఉత్సవ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించి, పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచినందుకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో గిరిజన పిల్లలకు స్కూల్ వ్యాన్ ఏర్పాటు



**ముత్తుకూరు, జూన్ 18,ప్రభాతవార్త:** తెలుగు దేశం మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ముత్తు కూరు మండలంలో వున్న గిరిజన పిల్లలకు స్కూల్ వ్యాన్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అదాని ఫౌండేషన్ సౌజన్యంతో ఈ స్కూల్ వ్యాన్ ను గిరిజన విద్యార్థులను ముత్తుకూరు హైస్కూల్ వరకు ఏర్పాటు చేశామన్నారు. గిరిజన విద్యార్థులు డ్రాప్‌అవుట్‌లు ఎక్కువగా ఉండడం వల్ల వ్యాన్ ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, అదానీ ఫౌండేషన్ నిర్వాహకులు రాజేష్ రంజన్లు గురువారం మండలంలోని చలివేంద్ర గ్రామం నుంచి ముత్తుకూరు హైస్కూల్‌కు పిల్లలు తీసుకునే వెళ్లేందుకు వ్యాన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈదురు రామ్మోహాన్ రెడ్డి, బుళిగర్ల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకోసం సొంత నిధులతో మ్యాజిక్ వ్యాను ఏర్పటు

**– శభాష్ ముత్యాల విజయ్**



**సంగం జూన్ 18 ప్రభాతవార్త** సంగం మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన 2 వందల మందికి పైగా విద్యార్దులు ప్రతిరోజు3 కిలోమీటర్లు దూరంలో ఉన్న హైస్కూల్‌కు వెళ్ళి విద్యను అభ్యసిస్తున్నారు. అయితే గ్రామం నుండి వెళ్ళే ఆర్టీసి బస్సు ప్రయాణికులతో కిక్కిరిసి పోవడంతో పెద్ద తరగతుల విద్యార్దులు మాత్రమే కొంతమంది బస్సులో వెళ్ళగలుగుతున్నారు. సైకిళ్ల ఉన్న విద్యార్దులు స్వయంగా పాఠశాలకు చేరుకుంటుండగా చిన్న తరగతుల విద్యార్దులు మాత్రం బస్సులో ఎక్కలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.దీంతో కొందరు విద్యార్దులు స్కూల్‌కి వెళ్ళడం మానేసే పరిస్థితి నెలకొంది. ఈసమస్యను గ్రామ కూటమి నాయకులు నెల్లూరు టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ముత్యాల విజయ్ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో ఒక మ్యాజిక్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. 25 నుండి 30 మంది విద్యార్దులను పాఠశాలకు తరలిస్తు వారి చదువుకు ఆటంకం లేకుండా సహాయం చేస్తున్నారు. అలాగే గ్రామ ప్రజలు తల్లిదండ్రుల విజ్ఞప్తిని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దృష్టికి తీసుకొని వెళ్ళగా బస్సు సమయాలలో మార్పులు చేసి ఒక ట్రిప్‌ను ముందుగా పాఠశాల విద్యార్దులకోసం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. బస్సు సమస్య శాశ్వత పరిష్కారం లభించే వరకు విద్యార్దులు చదువు దెబ్బతినకుండా చేస్తున్న ముత్యాల విజయ్ సేవలను తల్లిదండ్రులు అభినందిస్తు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించండి, భూమి సారవంతాన్ని కాపాడుకోండి

**– ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన**




**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** నెల్లూరు ఆకుతోట వద్దనున్న ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మరియు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, భూమి సారాన్ని కాపాడే పద్ధతులు, అలాగే కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ నిపుణులు మాట్లాడుతూ రైతులు అధిక మొత్తంలో రసాయన ఎరువులు, యూరియా మరియు పురుగు మందులను వినియోగించడం వల్ల భూమి సారం తగ్గిపోయి, భూమి నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మరియు సేంద్రియ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంట దిగుబడులను కూడా మెరుగుపరచవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించిన ఉత్పత్తుల ప్రదర్శన, వాటి లాభాలను వివరించారు. నెల్లూరు వరి వంగడాలను ప్రదర్శించారు. అలాగే రైతులకు అందుబాటులో ఉన్న వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులు తక్కువ వడ్డీతో రూ.3 లక్షల వరకు పంట రుణాలు పొందవచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంటలకు బీమా సౌకర్యం కల్పించబడుతోందని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాల కింద అర్హులైన రైతులకు డ్రోన్లు, ట్రాక్టర్లు మరియు ఇతర వ్యవసాయ పరికరాల కొనుగోలుపై ప్రభుత్వ సబ్సిడీలు అందిస్తున్నట్లు వివరించారు. అలాగే గోల్డ్ లోన్లు, క్రాప్ లోన్లతో పాటు గోదాముల నిర్మాణానికి కూడా టర్మ్ లోన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్న రైతులను గుర్తించి ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోర్డినేటర్ సీనియర్ సైంటిస్ట్ శివ జ్యోతి, అగ్రికల్చర్ జెడి సత్యవాణి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ వినీత, ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం కన్నయ్య, శాస్త్రవేత్తలు, లీడ్ బ్యాంక్, నాబార్డ్ అధికారులు, విశిష్ట అతిథి బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరకాల మోహన్ బాబు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి గారు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరి వినయ్ నారాయణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఫణిరాజు, బెల్లంకొండ మాల్యాద్రి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన్ కార్యదర్శులు వి హర్ష వర్ధన్, పార్లపల్లి వెంకట మహేష్, కిసాన్ మోర్చా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై కత్తి దాడి

**– నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష**

**నెల్లూరు క్రైం, జూన్ 18, ప్రభాతవార్త :** ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో 2018లో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడికి నెల్లూరు అదనపు జిల్లా న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే దుబగుంట గ్రామానికి చెందిన చల్లా లక్ష్మినారాయణ, తనపై కోడి దొంగతనం చేశాడని అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు చల్లా వెంకట నారాయణమ్మ ప్రచారం చేసిందనే కక్షతో 2018 మే నెల 9వ తేది ఆమెపై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు మొదట ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో, ఆపై నెల్లూరు సింహపురి ఆసుపత్రిలో చికిత్స పొంది. బాధితురాలు మాట్లాడలేని స్థితిలో ఉండటంతో ఆమె కోడలు చల్లా అరుణ ఫిర్యాదు ఆధారంగా ఏఎస్ పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి ఎస్సై పి. వీర నారాయణ దర్యాప్తు చేసి పకడ్బందీ చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణను పరిగణించిన 8వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ. నాగ శైలజ నిందితుడిని దోషిగా తేల్చారు. 7 ఏళ్ల కఠిన జైలుతో పాటు రూ.10,000 జరిమానా, చెల్లించని పక్షంలో మరో 3 నెలలు జైలు శిక్ష విధించారు. జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాలతో అమలు చేస్తున్న కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా కేసును నిరంతరం పర్యవేక్షించినందునే శిక్ష సాధ్యమైందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో కృషి చేసిన పీపీ బి. బ్రహ్మయ్య, కోర్టు లైజన్ అధికారి హెచ్‌సీ పి. సుధాకర్, సీఎంఎస్ ఇన్‌చార్జి ఎస్సై కె. సుమన్ తదితరులను ఎస్పీ అభినందించారు.

## సప్లిమెంటరీ ఫలితాల్లో ఎన్‌డీఆర్ ప్రభుత్వ కళాశాల ఘన విజయం



**తోటపల్లి గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త:** తోటపల్లి గూడూరులోని ఎన్‌డీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 2026 ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మరోసారి మంచి పేరు తీసుకువచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల సమర్థ బోధన, తల్లిదండ్రుల సహకారంతో ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్మీడియట్ విభాగంలో ఎంపీసీ విద్యార్థిని ఎం. సుప్రజ 958 మార్కులు, సీఈసీ విద్యార్థిని కె. మధుప్రియ 802 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్మీడియట్ విభాగంలో ఎంపీసీ విద్యార్థి వై. అనిరుధ్ 383 మార్కులు, బైపీసీ విద్యార్థిని యు.గౌతమి 367 మార్కులు, సీఈసీ విద్యార్థి కె. గిరీష్ 356 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.ఎస్. కృష్ణ ప్రసాద్, అధ్యాపక బృందం అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పెట్రోల్ బంక్‌లో ఆకస్మిక తనిఖీలు

**– తూనికలు, కొలతలు సక్రమం – అధికారుల సంతృప్తి**



**తోటపల్లి గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్న కిసాన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో బుధవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగదారులకు సరైన పరిమాణంలో ఇంధనం అందుతున్నదా, పంపుల పనితీరు నిబంధనలకు అనుగుణంగా ఉందా అనే అంశాలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెట్రోల్, డీజిల్ పంపులను ప్రమాణిత కొలత పరికరాలతో పరీక్షించి రీడింగ్‌ల ఖచ్చితత్వాన్ని నిర్ధారించారు. తనిఖీలలో భాగంగా ఐదు లీటర్ల ప్రమాణిత కొలత పాత్రలతో ఇంధన పరిమాణాన్ని పరీక్షించడంతో పాటు పంపులపై ఉన్న సీల్స్, ధృవీకరణ స్టిక్కర్లు, తూనికలుకొలతల శాఖ సర్టిఫికెట్ల చెల్లుబాటు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు మరియు వినియోగదారుల ఫిర్యాదుల పుస్తకాన్ని పరిశీలించారు. అలాగే భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరికరాల అందుబాటును కూడా తనిఖీ చేశారు. తనిఖీల అనంతరం పెట్రోల్ బంక్‌లోని తూనికలు, కొలతలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇంధన సరఫరాలో ఎలాంటి లోపాలు గుర్తించలేదని, రీడింగ్‌లు సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యాజమాన్యం శ్రీనివాసులు గౌడ్, చిరంజీవి గౌడ్ హాజరయ్యారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు తరచూ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

## జంపాని శీనయ్య చిత్రపటానికి నిశాళులర్పిచిన ఎమ్మెల్యే



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త :** కావలి మండలం కొనదిన్నె గ్రామానికి చెందిన జంపాలి శీనయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. వారి స్వగృహంలో గురువారం నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని జంపాలి శీనయ్య చిత్రపటానికి పూలమల వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామ ర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జంపాలి శీనయ్య ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో వీఓఏలకు శిక్షణా తరగతులు



**ఉదయగిరి, జూన్ 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి శ్రీశక్తి భవనం నందు వీఓఏలకు రెండు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు మండల సమైక్య కేంద్రంలో మోడల్ క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ శిక్షణ ఇస్తున్న ఏపీఎం శార స్రవంతి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్షిక ప్రణాళిక బడ్జెట్‌పై ప్రతి గ్రామంలో మార్పు అంశాల గురించి బడ్జెట్ తయారు చేయడం గురించి క్లస్టర్ వారీగా తయారు చేయాలని శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. మొదట టీమ్‌లు వేసి చార్ట్ ద్వారా గ్రామానికి అవసరమైన ఆరోగ్యం విద్య వ్యవసాయం సామాజిక భద్రత ప్రవర్తనలో మార్పు, ఆస్తుల సృష్టి సుస్థిర జీవనోపాధులు సామర్థ్యాల పెంపు వంటి అంశాలపై బడ్జెట్‌పై ప్రణాళికలు తయారు చేయటం జరిగింది. తదుపరి అంశాలపై ఏపీఎం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శాల స్రవంతి, సీసీలు శ్రీనివాసులు, సురేష్, రత్నకుమారి, పార్వతి, అకౌంటెంట్, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలతో వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**వివవలూరు, జూన్ 18 ప్రభాతవార్త:** వావిళ్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గొర్రెలతో వెళ్లి అదృశ్యమైన ఘటనపై విడవలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన ఉప్పల రమేష్ (36) గొర్రెలను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. జూన్ 13వ తేదీ ఉదయం ముత్తుకూరు మండల పరిసర గ్రామాల్లో గొర్రెలకు మేత లభిస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పి, తన గొర్రెలను టాటా మ్యాజిక్ వాహనంలో ఎక్కించుకుని వెళ్లాడు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.భార్య ఉప్పల రేవతి భర్త సెల్‌ఫోన్‌కు పలుమార్లు సంప్రదించినప్పటికీ, ఫోన్ స్విచ్ ఆఫ్లో ఉండడంతో బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. అయినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం ఆమె విడవలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, క్రైం నంబర్ 44/2026 కింద మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్స్టేషన్కు లేదా విడవలూరు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నరేష్ కోరారు.

## అర్హత లేని ఆర్‌ఎంపి, పిఎంపిల వైద్యం

**– ప్రజల జీవితాలతో చెలగాటం – యూనియన్ నాయకుల కనుసన్నలో సంబంధిత అధికారులు?**




**ఇందుకూరుపేట, జూన్ 18, ప్రభాతవార్త :** మండలంలో మెడికల్ పారా మెడికల్ విద్య అర్హతలు లేని వ్యక్తులు కనీసం 10వ తరగతి కూడా ఉత్తీర్ణత లేకుండా ఆర్‌ఎంపి, పిఎంపి పేరుతో వైద్య సేవలు అందిస్తున్నారనే ఆరోపణలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా చిన్న క్లినిక్‌లు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు సరైన వైద్య అర్హతలు లేకపోయినా కొంతమంది మందులు పంపిణీ చేయడం యాంటీబయోటిక్స్ ఇంజక్షన్లు ఇవ్వడం తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. వైద్య అధికారుల షరతుల ప్రకారం చిన్నపాటి డ్రెస్సింగ్ సేవలకు పరిమితం అవ్వాల్సిన ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యులు మితిమీరి యాంటి బయోటిక్స్, సెలైన్, మైనర్ ఆపరేషన్లు, రక్త పరీక్షలు మొదలు అన్ని వైద్య సేవలు అర్హత లేని ఆర్‌ఎంపీ, పిఎంపిల వద్ద దొరకడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు పక్కన పెడితే కనీసం పర్యవేక్షణ కరువైందని సమాచారం దీంతో అమాయక ప్రజలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అక్రమ వైద్య సేవలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెళ్ళువెతుతున్నాయి. కొంతమంది యూనియన్ నిర్వాహకుల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే అర్హత లేని వైద్యుల సంఖ్య పెరుగుతుందని ప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా వైద్య శాఖ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించి అర్హత లేని ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ ప్రత్యేక డ్రైవ్

**– ఇద్దరు విక్రేతల అరెస్టు**

**నెల్లూరు క్రైం, జూన్ 18, ప్రభాతవార్త :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, నెల్లూరు 1 అధికారులు గురువారం నగరంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుగాలమ్మ సంఘం ప్రాంతంలో అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తున్న ఎం. వంశీకృష్ణను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 118 క్వార్టర్స్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదే డ్రైవ్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేసి, వారిపై కూడా కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో పాల్గొన్న ఎక్సైజ్ ఎస్సై జేకేవీఎన్ మురళీకృష్ణ, కానిస్టేబుళ్లు ఎస్.సుధాకర్, ఎస్‌కే అజీజ్ బాషలను అధికారులు అభినందించారు.ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఇరుగాలమ్మ గుడి బస్టాండ్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఎస్. సురేష్ యాదవ్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ మద్యపానంపై నిరంతర ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కేసు ఛేదనలో పాల్గొన్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం




**కలిగిరి, జూన్18, ప్రభాతవార్త ;** కలిగిరి మండల తహ సీల్దార్ కార్యాలయం సెంటరులో నూతనంగా కొలువు దీరిన శ్రీ అభయాంజ నేయ స్వామి విగ్రహం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కలిగిరి తహ సీల్దార్ కార్యాలయ సెంటరులో నూతనంగా శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట జరిగి 40రోజులైంది. విగ్రహ ప్రతిష జరిగి 40 రోజులైన సందర్భంగా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తుకు తీర్థప్రసాదాలు, భారీ అన్నదానకార్యక్రమాలు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహివంచారు.

## మూడు ఆలయాల్లో చోరీ.... లక్షపైగా నగదు చోరీ



**మనుబోలు జూన్ 18 ప్రభాతవార్త :** మనుబోలు మండలకేంద్రంలోని పక్కపక్కనే ఉన్న మూడు ఆలయాల్లో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ దేవత అయిన మనుబోలమ్మ నాగరప్పమ్మ గంగమ్మ ఆలయాలలో తాళాలు పగలగొట్టి దొంగలు లోనికి ప్రవేశించి మూడు హుండీలను పగలగొట్టి అందులోని లక్ష రూపాయాలకు పైగా నగదు చోరి చేసినట్లు స్దానికులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్దలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రారంభమైన శ్రీ మహాలక్ష్మమ్మతల్లి తిరుణాళ్లు



**కలిగిరి, జూన్18, ప్రభాతవార్త;** కలిగిరిలోని పాతూరులో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ మహాలక్ష్మమ్మ తిరుణాళ్లు గురువారం నుండి ప్రారంభమైనాయి.వ్యవసాయ భూమిలోనుండి బయటకు వచ్చి బక్తులచే పూజలందుకుంటున్న భూమాత శ్రీ మహాలక్ష్మమ్మ తల్లి తిరుణాళ్లు ఆలయ కమిటీ 3రోజలపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ,గణపతి పూజ,అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక కుంకుమ పూజలు, అమ్మవారి దర్శనం, అనంతరం తీర్థప్రసాదాలు అందజేస్తారు. రెండవ రోజు శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్నదానాలు,తీర్థ ప్రసాదాలు,అందజేస్తారు. శనివారం మూడవ రోజున అమ్మవారికి అలంకరణ,కుంకమార్చనలు ,ప్రత్యేక పూజల తోపాటు, అమ్మవారు గ్రామ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ మూడురోజులపాటు ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## టైలర్స్ నూతన కమిటీ ఎన్నిక



**గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని గంగమ్మ గుడి వీధిలో గల మ్యాట్రిక్స్ టైలర్స్ గంగమ్మ గుడి శాఖ (ఏఐటియుసి అనుబంధం) సమావేశం గురువారం కామ్రేడ్ పెంచలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతం, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు సంఘ సభ్యత్వ విస్తరణపై చర్చించారు. అనంతరం నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా బల్లి పెంచలయ్య, అధ్యక్షులుగా వీరేపల్లి శంకర్, కోశాధికారిగా వేమయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశికుమార్, సిపిఐ గూడూరు పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఏఐటియుసి కీలక పాత్ర పోషించిందన్నారు. 1920లో స్థాపించబడిన ఏఐటియుసి దేశంలోనే తొలి జాతీయ కార్మిక సంఘంగా కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అలాగే కార్మిక వర్గ ప్రయోజనాల సాధనలో సీపీఐ, ఏఐటియుసిలు చారిత్రాత్మక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం సంఘటిత పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్స్, తదితరులు పాల్గొన్నారు.

## 22వ తేదీ చేనేతల ధర్నా జయప్రదం చేయండి



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – అగ్రికల్చర్** చేనేత కార్మికుల హక్కుల సాధనకై జూన్ 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే శాంతియుత ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం నేతలు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాలోని నారాయణరెడ్డిపేట గ్రామంలో చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ నేతలు మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, 50 ఏళ్ల పైబడిన చేనేత కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, చేనేత పరిశ్రమ మీద విధించిన జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ 22వ తేదీ మా పోరాటం కొనసాగుతుందన్నారు. చేనేత కార్మికులు, చేనేత సంఘాల నేతలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతా సుధాకర్, పడవల వెంకట శేషయ్య, పందిరి శ్రీరాములు, దాశెట్టి అప్పన్న, దిరిశం అన్నపూర్ణ, సీతా శ్రీను, జానా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖేత్ బచావో అభియాన్



**పొదలకూరు, జూన్ 18, ప్రభాతవార్త :** మండలం పరిధిలోని ఆర్ వై పాలెం, వావింట పర్తి, మొగళ్ళూరు గ్రామాలలో వ్యవసాయ పరిశోధనా స్థానం పొదలకూరు వారి ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ సహకారంతో ఖేత్ బచావో అభియాన్ (నేల ఆరోగ్యాన్ని కాపాడుకు ందాం భవిష్యత్తును సంరక్షించు కుందాం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, రైతు సోదరీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేపట్టాలన్నారు. రసాయన ఎరువులతో పండించిన పంటలు తినటం వలన ప్రజలు కాన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువ ఉన్నందున రైతులు రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకము తగ్గించాలి అని ఆయన తెలిపారు. పొదలకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం డా. హసీనా బాను మాట్లాడుతూ భూసారం ఆధారిత ఎరువులు వాడాలన్నారు. పచ్చిరొట్ట పైర్లు ఐనా జనుము, జీలుగా, పిల్లిపేసర, పశువుల ఎరువు వాడకము వలన నేల సేంద్రియ కార్బనం పెరిగి పంట ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా జీవ రసాయన ఎరువులు ట్రైకోడర్మ విరిడి, సూడోమోనస్, అజోల్లా, పిఎస్బి, కెఆర్బి మొదలైన జీవన ఎరువులు వాడకం ఉపయోగాలు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ మోహన్ రెడ్డి, వీఏఎలు, అశ్విని, రత్నమ్మ, సుజాత రైతులు నెట్టం పెంచలయ్య, సుంకిరెడ్డి సుధాకర్ రెడ్డి, ములి పెంచాల శ్రీనివాసులరెడ్డి, అల్లం దశయ్య, నల్లగంగు వెంకటేష్, తొగుంట నరసింహులు, నెట్టెం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి ప్రభుత్వం

**అనుమసముద్రంపేట ,జూన్18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆత్మకూరులోని శ్రీధర్ గార్డెన్స్‌లో విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఏఎస్‌పేట మండల టిడిపి కన్వీనర్ , రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్‌నాయుడు తెలిపారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ళకాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలన , సూపర్‌సిక్స్ పథకాలు, ఎన్నికల హామీల అమలు తదితర అంశాలపై ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.శుక్రవారం ఉదయం 10గంటలకు శ్రీధర్‌గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఏఎస్‌పేట మండలంలోని తెలుగు దేశంపార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతు, అభిమానులతోపాటు సాగునీటి సంఘాలు, వ్యవసాయ, సహకార పరపతిసంఘాలు, మార్కెట్ కమిటీలు, గ్రామ మండల, నియోజకవర్గ పార్లమెంట్ స్థాయి పార్టీ కమిటీల బాధ్యులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ విదిగా పార్టీ ఐడికార్డు, కండువా లేదా పసుపు రంగు వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు బిఎల్‌ఓలు, బిఎల్ఎలతో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తారన్నారు. మండలంలోని టిడిపి పోలింగ్ బూత్ ఏజెంట్లు, గ్రామ, మండల , నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయి పార్టీ కమిటీల బాధ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని రమేష్‌నాయుడు కోరారు.

## పిడుగుపాటుకు గేదె మృతి



**అనుమసముద్రంపేట,జూన్18,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని చిన్నబ్బీపురం గ్రామంలో గత రాత్రి కురి సిన అకాల వర్షం సమయంలో పిడుగుపాటుకు ఓ గేదెమృతిచెందింది. గ్రామానికి చెందిన మబ్బు మస్తానయ్యకు చెందిన సుమారు లక్షరూపాయలు విలువ చేసే నిండు సూడుతో ఉన్న గేదె పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న గ్రామ రెవెన్యూ అధికారులు, పశువైద్య శాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పశువైద్య సిబ్బంది గేదెమృతిపై పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందే నష్టపరిహారాన్ని బాధిత రైతుకు అందించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## మర్రిపాడులో యుటిఎఫ్ సభ్యత్వ నమదు కార్యక్రమం ప్రారంభం



**మర్రిపాడు ,జూన్18,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల అధ్యక్షుడు పి.విజయభా స్కర్‌రెడ్డి , ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ యు.తిరుపాలు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరి రక్షణ, సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న యుటిఎఫ్ సంఘం పట్ల ఉపాధ్యాయుల్లో విశేష ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండే యుటిఎఫ్ సంఘంలో అధికసంఖ్యలో ఉపాధ్యాయులు సభ్యత్వాన్ని స్వీకరించి సంఘం పట్ల తమ విశ్వాసాన్ని చాటారని తెలిపారు. సంఘం మరింత బలోపేతం కావడానికి ప్రతి ఉపాధ్యాయుడు సభ్యత్వం తీసుకొని సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలనిపిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు హెచ్.మో హన్‌ప్రసాద్,టిసివెంగయ్య, ఐ.భాస్కర్,ఎన్.సుబ్బరాయుడు, ఎన్.వెంకటేశ్వర్లు, కె.బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలతో బంగారు భవిష్యత్



**కోట, జూన్ 17 ప్రభాతవార్త** మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఐ.కృష్ణమ్మ పిలుపునిచ్చారు. గురువారం పంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బంగారు భవిష్యత్‌తో పాటు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు. పిల్లలకు రకరకాల ఆట వస్తువులు కూడా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో ఇంటింట ఓటర్ల వెర్ఫికేషన్ కార్యక్రమం



**చేజర్ల, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా చేజర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 264, 265 బూత్‌లలో గురువారం ఓటర్లవెర్ఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొని ఓటరు జాబితాలో నమోదైన వివరాలను పరిశీలిం చారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరిస్తూ ఇంటింటికి వెళ్లి పరిశీలనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రావి లక్ష్మీ నర్సారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రావి కృష్ణారెడ్డి, బూత్ కన్వీనర్లు అరవ దామోదర్‌రెడ్డి, బీఎల్‌వోలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణలు, చిరునామా మార్పులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఈ వెర్ఫికేషన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష



**కోట, జూన్ 18 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరాలని సూచించారు. గ్రామాల్లో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీలో చేపట్టాలని సూచిం చారు. మారుతున్న జీవనశైలి, పెరుగు తున్న పోటీతత్వంతో యువత, విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. పుస్తకాలకే పరిమితమై ఆరోగ్యంపై శ్రద్ధపెట్టలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. దీనివలన చిన్నవయస్సు నుంచే వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అధిగమించి శారీరక ధృఢత్వం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుకోవడానికి యోగా ఒక సాధనంగా పనిచేస్తుందన్నారు. దీని ప్రాధాన్యతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఏటా జూన్ 21న యోగా డేగా గుర్తించిందని, ప్రజలకు ఆయా పంచాయతీల్లో మరింత అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం యోగాంధ్ర 2026 కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే అన్ని పంచాయతీల్లో రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతంగా జరుగుతుందని చెప్పారు.

## ఊనుగుంటపాళెంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

**కోట, జూన్ 18 ప్రభాతవార్త :** కోట మండలం ఊనుగుంటపాళెంకు సమీపంలో 12 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ తెలిపారు. బుధవారం రాత్రి ఆయన సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సేకరించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కోసం 40 ఎకరాలను సేకరించినట్లు తెలిపారు. మోహన్ సింటెక్ సంస్థ విద్యుత్ కేంద్రం పనులను చేపడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లోగా కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను యూనిట్ రూ.3.09 వంతున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఆయన వెంట టెక్నికల్ డైరెక్టర్ గురవయ్య, సిజిఎం రమణ, నెల్లూరు, తిరుపతి జిల్లాల ఎస్ఇలు రాఘవేంద్ర, చంద్రశేఖర్, ఇఇ నరేంద్రరెడ్డి ఉన్నారు.

## అభివృద్ధి పనులను ఎండోమెంట్ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే





**బిట్రగుంట జూన్ 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను గురువారం కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పరిశీలించారు.ఎండోమెంట్ అధికారులు,ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తూర్పు గాలిగోపురం, పడమర గాలిగోపురం, భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న మెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం,భక్తులకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు..రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, పారిశుద్ధం, విశ్రాంతి వసతులు, రహదారి సౌకర్యాలు, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా ఈ ప్రాంతానికి గుర్తింపుగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, అవసరమైన నిధుల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చెందడం వల్ల జిల్లాలోని భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు కూడా మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్ శేఖర్ బాబు,ఎండోమెంట్ అధికారి తపతి,ఆలయ ఈవో రాధాకృష్ణ,కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## 20 న రెవెన్యూ దినోత్సవం వేడుకలు

**– రెవెన్యూ డే నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**– ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ**

**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రెవెన్యూ దినోత్సవాన్ని జూన్ 20 వ తేదీన జిల్లా/ డివిజన్/ మండల స్థాయిలలో నిర్వహించేందుకు అంగీకరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకి, జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకి జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్‌కి, ఏఓ చంద్ర శేఖర్‌కి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అహర్నిశలు ప్రజా సేవలో నిమగ్నమై అంకిత భావంతో సేవలందిస్తున్న నెల్లూరు జిల్లా రెవెన్యూ శాఖలోని ప్రతీ రెవెన్యూ ఉద్యోగికి ఏ.పి.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన రెవెన్యూ దే శుభాకాంక్షలు తెలియజేస్తనరు.రెవెన్యూ శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చెయ్యడానికి రెవెన్యూ దేను జిల్లా కేంద్రంగా 20వ తేదీ ఉదయం 11:00 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కన భవనం నందు జరుపుటకు అంగీకరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అని తెలియజేశారు. రెవెన్యూ దే సందర్భంగా ప్రతి డివిజన్ లోనూ మరియు ప్రతి మండలంలోను పండుగ వాతావరణంలో రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించి, ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రెవెన్యూ సేవలపై చక్కటి అవగాహన కల్పించాలని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు నుండి ఇంకా మెరుగైన పాలన అందించేందుకు సలహాలు/సూచనలు స్వీకరించ వలసినదిగా కోరారు. రెవెన్యూ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేసే అరుదైన అవకాశం లభించిన మేము, ప్రజల్లో రెవెన్యూ శాఖ పట్ల నమ్మకాన్ని మరింత పెంచేందుకు భవిష్యత్‌లో ఇంకా జవాబుదారీగా, వేగవంతమైన, పారదర్శకమైన పాలన అందించేందుకు విధి నిర్వహణలో నిబద్ధతతో, తద్వారా రెవెన్యూ శాఖ ఔన్నత్యాన్ని కాపాడతామని, రెవెన్యూ దినోత్సవం ద్వారా మాకు ఒక వేదికను అందించిన ప్రభుత్వానికి హామీ ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, నెల్లూరు జిల్లా శాఖ తెలిపారు.

## ఎస్ఐఆర్ పనులను పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు, జూన్ 18 ప్రభా తవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని గురువారం తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్‌వోలకు సర్కు సంబంధించి పలు విషయాలపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారు. సర్కు సంబంధించి బీఎల్‌వోలకు ఏమైనా సమస్యలు గానీ, సందేహాలు గానీ ఉంటే వెంటనే సంబంధిత సూపర్‌వైజర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, బీఎల్‌వో నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## గండవరం పీఏసీఎస్లో ఎరువుల పంపిణీ



**కొడవలూరు, జూన్ 18 ప్రభాతవార్త:** మండలంలోని గండవరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియను జిల్లా వ్యవసాయాధికారి పి. సత్యవాణి, కోవూరు డివిజన్ వ్యవ సాయసహాయ సంచాలకులు జి.అనిత పర్యవేక్షించారు. ఒక ఎకరానికి రెండు బస్తాల చొప్పున ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. యాప్లో సాం కేతిక సమస్యలు తలెత్తినట్లయితే మండల వ్యవసాయాధికారి లేదా గ్రామ వ్యవసాయ సహా యకులను సంప్రదించాలని రైతులకు సూచించారు. భూసారాన్ని పరిరక్షించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు సమతుల్య ఎరువులను వినియోగించి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. నంజై భూములు, దేవస్థాన భూములు, కౌలు రైతులకు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎరువుల పంపిణీ జరుగుతోందని అధికారులు తెలిపారు. గండవరం పీఏసీఎస్ ద్వారా ఇప్పటివరకు రైతులకు 206 బస్తాల యూరియా, 43 బస్తాల డీఏపీ పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లేగదూడల ప్రదర్శనకు విశేష స్పందన



**కొడవలూరు, జూన్ 18 ప్రభాతవార్త:** మండలంలోని వీరారెడ్డిపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పాడి రైతులకు చెందిన 60 లేగదూడలను ప్రదర్శనలో ఉంచారు. పాల్గొన్న ప్రతి రైతుకు ప్రోత్సాహక బహుమతులు అందజేయగా, తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు ఉపసంచాలకులు ఎం.నాగమణి మాట్లాడుతూ ప్రస్తుతం పశువుల్లో ప్రబలుతున్న జబ్బా వాపు, చిటిక వ్యాధి, దొమ్మవాపు వ్యాధుల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సబ్సిడీపై పశువుల పంపిణీ పథకం వివరాలను రైతులకు తెలియజేశారు. డీఎల్‌డీఏ ఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ లేగదూడల పెంపకం, పుట్టిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దూడల్లో మరణాల రేటు తగ్గించే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోవూరు సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమోర్య, డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ గౌతమ్, డాక్టర్ ప్రీతి, శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలి





**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 27వ తేది నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆరోగ్య సిబ్బంది, ఆశా అంగన్‌వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడమే కాకుండా ఏ ఒక్క బిడ్డకు కూడా వ్యాక్సిన్ వేయకుండా ఉండరాదన్నారు. ఈ సందర్భంగా వారికి వాక్సిన్ ఏ విధంగా వేయాలి.. పిల్లలకు ఏ విధంగా మార్క్ చేయాలి.. ఏ విధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇర్ఫాన్, సీహెచ్‌వో ప్రభావతి, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## 23న అంగన్‌వాడీ ఆయాలకు ఇంటర్వ్యూలు



**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొడవలూరు, విడవలూరు మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 23 వ తేదీ ఉదయం 10 గంటలకు కావలి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలనాఐసీడీఎస్ సీడీపీవో టి. శారద తెలిపారు. గురువారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి యొక్క విద్యార్హత సర్టిఫికేట్, పుట్టిన తేదీ, వయస్సు ధృవీకరణ పత్రం, తహసీల్దార్‌చే జారీ చేయబడిన కులము, నివాస ధృవీకరణ పత్రాలతో ఒరిజనల్ డాక్యుమెంట్స్‌తో పాటు ఒక సెట్ జెరాక్స్‌తో ఇచ్చిన కాల్ లెటర్‌తో హాజరు కావాలన్నారు. కొడవలూరు మండలానికి సంబంధించి అశోక్ నగర్, చీకిరేణిగుంట, బసవాయపాలెం–1 అంగన్‌వాడీ కేంద్రాం యల్లాయపాలెం–3 అంగన్‌వాడీ కేంద్రాం, తలమంచి–2 అంగన్‌వాడీ కేంద్రాం , విడవలూరు మండలం చౌటపాలెం, ఊటుకూరు వెంకటరెడ్డిపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాంఈ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు తప్పక హాజరు కావాలన్నారు.

## వైభవంగా అన్నదానం





**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా దాసరరాజు హిమవతి కుటు ంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల రాజా విక్రమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### రైతుల నుంచి 15 అర్జీలు



**పోతిరెడ్డిపాలెం(కోవూరు), జూన్ 18 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని నెలలో నాలుగు పర్యాయాలు ఎంపిక చేసిన గ్రామంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతు ందని, దీనిని ఆ గ్రామంలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని సచివాలయంలో గురువారం నిర్వమించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి మంచి అవకాశాన్ని రైతులు, గ్రామస్తులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా అర్జీలు ఇస్తే దానిని పరిశీలించి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 15 అర్జీలు స్వీకరించడం జరిగింది. అందులో6 అర్జీలు సర్వే కొరకు, 9 అర్జీలు అడంగల్‌లో పేర్లు నమోదు కోసం వచ్చాయని తహసీల్దార్ తెలిపారు.డిప్యూటీ తహసీల్దార్ బషీర్ జొన్నవాడ దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు, ఆర్ఐ చాణక్య, మండల సర్వేయర్ రమేష్ గౌడ్,, బీఎల్‌వో నాగేశ్వరరావు, రైతులు ఉన్నారు.

## కావలిలో ఆపరేషన్ క్లీన్ కార్యక్రమం



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త :** మేనెల 22 నుండి ఈనెల 20వరకు 30రోజులు పాటు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో గురువారం క్లీన్‌స్వీప్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 8వవార్డు కన్యకాపరమేశ్వరిగుడి వీధి, 15వ వార్డు ముసునూరు పడమ రవై పు, 33వ వార్డు కొలిమి బజారు ఆపరేషన్ క్లీన్‌స్వీప్ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రం చేయుట, డ్రైన్లలో పూడికలు తీయుట వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలు, నాయకులు, ఎస్‌హెచ్‌జి గ్రూపు మహిళా సభ్యులు, స్వచ్ఛంద వాలంటీర్లు, పురపాలక సంఘ సిబ్బంది, శానిటరీ ఇన్‌చార్జ్ ఇన్స్‌పెక్టర్, శానిటరీ సిబ్బంది, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

**- వందలమంది విద్యార్థులు ఉన్నతంగా ఎదగడం సంతోషకరం**
**- 25న టాలెంట్ టెస్ట్ ను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**
**- డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్, ఫౌండర్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి వెల్లడి**





**గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త:** పేద విద్యా ర్థుల కునాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 2009లో డ్రీమ్ఇండియా ఫౌండేషన్‌ను స్థాపించినట్లు ఆఫౌం డషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి అన్నారు. గురువారం గూడూరు సొసైటీలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 లో పది మంది విద్యార్థులతో ప్రారంభించిన డ్రీమ్ ఇం డియా ఫౌండేషన్ ఈ ఏడాది 85 మందితో కొనసాగు తోందన్నారు. వందల మంది విద్యార్థులు ఫౌండేషన్ తరపున వివిధ ప్రైవేట్ స్కూళ్లలో విద్యనభ్యశించి ఉ న్నతంగా ఎదగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో 2,3వ తరగతి చదివే విద్యార్థులకు టా లెంట్ టెస్ట్ నిర్వహించి పేద విద్యార్థులను కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎంపికైన వారిని రెండవ తరగతి నుం డి పదవ తరగతి వరకూ ఫీజులు, బుక్స్, దుస్తులు, షూ డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ భరిస్తుందన్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ వరకు పొడిగించనున్నట్లు తెలిపారు. 24వ తేదీ లోపు గూడూరు సొసై టీలోని డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ కార్యాలయంలో అందజేయాలని, 25న పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి రోట రీ భవనంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.దశరథ రామిరెడ్డి, ఎన్. బాలకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల తనిఖీ



**కోట, జూన్ 18 ప్రభాతవార్త** కోట మండలం గూడలి గ్రా మంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎం పిడిఓ దిలీప్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల పనిదినాలను జాబ్ కార్డులు ఉన్న వారందరికీ కల్పించాలని సూచించారు. ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విబిజీ రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కోట, జూన్ 18 ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని విద్యావికాస్ స్కూల్లో గు రు వారం మాదకద్రవ్యాలపై అవగాహన సద స్సు నిర్వహించారు. దుగ్గరాజపట్నం మెరైన్ పోలీస్‌స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వ ర్యంలో విద్యావికాస్ స్కూల్లో కార్యక్ర మా న్ని ఏర్పాటు చేశారు. మత్తు పదార్థాలు వా డటం వలన కలిగే నష్టాలను వివరించారు. అదేవిధంగా సముద్ర స్నానాలు చేసేటప్పుడు సముద్రంలో ఏర్పడే రిప్ కరెంట్ గురించి వివరించారు. మత్తు పదార్థాల వాడటం వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యా ర్థులు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను గురించి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. మెరైన్ ఎస్ఐ శివసా మ్య, హెడ్ కానిస్టేబుల్ బెల్లంకొండ శ్రీనివాసులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం : ఎమ్మెల్యే

**- 650 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి - దుత్తలూరు మండలంలో రూ.2,500 కోట్లతో 5 పరిశ్రమలు**



**వింజమూరు, జూన్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెం డెళ్ళ విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ స్థాయి రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఘ నంగా జరిగింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై నివేదికను వివరించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిబాటలోదూసుకు పోతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమా న్ని జోడెద్దుల్లా సమానంగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. గత రెండేళ్లలోనే ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 650 కోట్ల నిధులతో రహదారులు, తాగునీటి పథకాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, పర్యాటక రం గాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యంగా కలిగిరి, వింజమూరు, దుత్తలూరు ప్రధాన రహదారి విస్తరణ, ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ పనులు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులోనూ ఉదయగిరి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉందని ఎమ్మెల్యే వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 39,464 మంది లబ్ధిదారులకు రూ.452.94 కోట్లు.తల్లికి వందనం 29,296 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.43.94 కోట్లు జమ, అన్నదాత సుఖీభవ 45,275 మంది రైతులకు రూ.87.85 కోట్ల పెట్టుబడి సాయం. స్త్రీ శక్తి పథకం ద్వారామహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,

**- ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ** అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ 894 మంది లబ్ధిదారులకు రూ.8.38 కోట్ల వైద్య సాయం అందించామన్నారు. ఆటో సేవలో లబ్ధిదారులకు రూ.2.1 కోట్లు,వెలుగు పథకం మహిళా సంఘాలకు రూ.1,098.79 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు. అందించిన ఘనత కుటుంబ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పనే తమ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా దుత్తలూరు మండలంలో 1,400 ఎకరాల విస్తీర్ణంలో రూ.2,500 కోట్ల పెట్టుబడులతో ఐదు భారీ పరిశ్రమలనుఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. సోలార్, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్ రంగాలకు చెందిన ఈ పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 10,000 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉదయగిరిని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్ది, వలసలను నివారిస్తామని హామీ ఇచ్చారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు, 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని, ఇందులో ఉదయ గిరి యువతకు పెద్దఎత్తున అవకాశాలు దక్కుతాయని చెప్పారు. అలాగే సోమశిల హైలెవల్ కెనాల్, గండి పాలెం రిజర్వాయర్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించ డమే తమ లక్ష్యమని, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే పనులు యుద్ధప్రాతిపదికన జరుగు తున్నాయని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక న్యాయం అనే ఐదు ప్రధాన స్తంభాలపై కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఉదయగిరిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నాలక్ష్యం. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిల బెట్టుకుంటూ, ప్రతి కుటుంబానికి ప్రభు త్వ సంక్షేమ ఫలాలు అందేలా మరింత వేగంగా పనిచేస్తామని ఎమ్మె ల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ మీగడ ఓబుల్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంజాం రాఘవేంద్ర, స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి ఎంపీపీ వనిపెంట హైమావతి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, బిజెపి మండల కన్వీనర్ అంబటి ఈశ్వర్ రెడ్డి జనసేన మండల అధ్యక్షులు వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు సర్పంచులు, ఎంపీ టీసీలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం రెండేళ్ల అభివృద్ధి నివేదికతో కూడిన కరపత్రాలను నాయకులు విడుదల చేశారు.

## నూతన తహశీల్దార్‌కు వీఆర్ఏల శుభాకాంక్షలు



**విడవలూరు, జూన్ 18 ప్రభాతవార్త:** ఇటీవల మండల తహశీల్దార్‌గా బా ధ్యతలు స్వీకరించిన ఏ.లక్ష్మీ ప్రస న్నను మండలంలోని వీఆర్ఏలు గురు వారం మర్యాదపూర్వకంగా కలిసి అభి నందించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా కృషి చేయా లని ఆకాంక్షించారు. జిల్లా వీఆర్ఏ కోశాధికారి రావూరు శ్రీనివాసులు, మండల అధ్యక్షురాలు స్వరూప, ఉపాధ్యక్షురాలు అమరావతి, మండల కోశాధికారి శీనమ్మతో పాటు ఇతర వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనధికార మద్యం షాపులపై ఎక్సైజ్ శాఖ దాడులు

**కావలి, జూన్ 18 ప్రభాతవార్త :** మంగళగిరి డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు నెల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంటు వింగ్ పి.దయాసాగర్ పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ బి.వెంకటరావు వారి సిబ్బంది కలిసి గురువారం అనధికార మద్యం దుకాణములు, ప్రొహిబిషన్స్ అండ్ ఎక్సైజ్‌నేరముల గురించి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్దపవని బస్‌స్టాండ్ సెంటర్ వద్ద ఉన్న వెంకటేశ్వర సినిమా హాలు వద్ద మండలం చెన్నయిపాలెం గ్రామానికి చెందిన మానం సుబ్బారావు వద్ద నుంచి 180ఎంల్ పరిమాణం కలిగిన ఆరు మద్యం సీసాలు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈదాడుల్లో కావలి ఎస్సై వి.ప్రసన్నకుమార్, హెచ్‌కానిస్టేబుల్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే



**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** క్రికెట్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా జిల్లాకు, రాష్ట్రా నికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని ఎమ్మె ల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. వీపీఆర్ కార్యాలయంలో గురు వారం కొడవలూరు మండలం ఆలూరుపాడుకు చెం దిన యువ క్రికెట్ క్రీడాకారుడు ఎల్లు హన్షిత్‌ను ఎమ్మె ల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కాలంలో హన్షిత్ క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నెల్లూరులో నిర్వహించిన అంతర్ రాష్ట్ర అండర్-19 క్రికెట్ పోటీలో నెల్లూరు తరపున పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక కావడమే కాకుండా బం గారు పతకం సాధించారు. మే నెలలో జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-19 పోటీలో ఏపీ జట్టు తరపున హన్షిత్ ప్రాతినిధ్యం వహించారు.ఈ పోటీలో ఆంధ్ర జట్టు ద్వితీయ స్థానం సాధించి వెండి కప్పు కైవసం చేసుకోవడంలో హన్షిత్ కీలకపాత్ర పోషించారు.ఈ నేపథ్యంలో హన్షిత్ ప్రతిభను గుర్తిస్తూ ఎమ్మెల్యే అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పంచాయతీ కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన



**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమా వేశ మందిరంలో గురువారం రాష్ట్రీయ గ్రామీణ స్వస్థ అభియాన్ కార్య క్రమంలో భాగంగా పంచాయతీ కార్య దర్శులకు, డిజిటల్ అసిస్టెంట్‌లకు పంచాయతీపాలన, తదితర అం శాల పై వీడియో ద్వారా అవగాహన కల్పిం చే కార్యక్రమాన్ని నిర్వహించి వారికి ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ఈ ఆన్‌లైన్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని, కాకపోతే మరలా వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి అనంతరం పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామ పంచాయతీకి సంబంధించి వ్యవహారాలు, పారిశుధ్యం, సమావేశాలు, ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో వారిలో అవగాహన పెంచేందుకే ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## ప్రసన్నను ప్రజలు ఎందుకు ఓడించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి

**జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి**



**కోవూరు, జూన్ 18 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రసన్నకుమార్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో కోవూరు ప్రజలు ఘోరంగా ఎం దుకు ఓడించారో ఒక సారి ఆయన ఆత్మప ౕరిశీలన చేసుకోవాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశ లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కించ పరుస్తూ మాట్లాడడం వలనే కోవూరు ప్రజలు ప్రసన్నకుమార్‌రెడ్డిని ఓడిం చారన్నారు. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా పదే పదే కోవూరు ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలోనే కోవూరు పటిష్టతను దిగజారుస్తున్నారన్నారు. మహి ళలను మహిళా నాయకురాళ్లను దూషించడం, కించపరచడం అనేది వైసీపీ పార్టీ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకుందన్నారు. హుందా రాజకీయాలకు పెట్టింది పేరు అయిన కోవూరు రాజకీయాలను కలుషితం చేసిన ఘనత ప్రసన్నకుమార్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పుకున్న ప్రసన్న కుమార్‌రెడ్డి కిసాన్ సెజ్‌లో ఒక్క పరిశ్రమ ఎందుకు తీసుకురాలేదన్నారు. పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పరిశ్రమలు తెచ్చారన్నారు. ఒకవైపు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూనే మరో వైపు ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తేవడంలో ఎమ్మెల్యే సఫలీకృతులయ్యారన్నారు. ఎమ్మెల్యేపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమ పద్ధతి మార్చుకోకపోతే మహిళలే వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వయంభు దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట : ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో కొత్త బజార్‌లోని శ్రీ ఉమా మహేశ్వర స్వయంభు దేవ స్థానంలో ధ్వజస్తంభం నందీశ్వరు డు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. వేదమంత్రోచ్చార ణలు, మంగళవాయిద్యాలు,భక్తుల గోవిందనామస్మరణల మధ్య జరిగిన ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే దగు మాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నా రు. విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీసభ్యులు ఘనస్వాగతం పలికారు. పూర్ణకుంభ స్వాగతం పలికి ప్ర త్యేక సత్కారం నిర్వహించారు. ఈస ందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో నిర్వహించిన పూ జలు, హోమాలు, అధ్యాత్మిక కార్యక్రమాల్లోపాల్గొన్నారు. అనంతరం సామివారిని దర్శించుకొని ప్రత్యేక పూ జలు నిర్వహించి ఆశీస్సులు అందుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమామహేశ్వర స్వామి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో, అర్థికాబి వృద్దితో ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సామ రస్యం,సన్మార్గాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

## సర్ ప్రక్రియ పరిశీలన : తహసీల్దార్



**కోట,జూన్ 18 ప్రభాతవార్త** మండలంలో అత్యంత పారదర్శ కంగా ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా.. ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) వేగంగా సాగుతోం ది.ఈప్ర క్రియ జూలై 14వ తేదీ వరకు జర గనుం డగా బీఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తు న్నా రు. 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ జరుగుతుండగా అనంతరం పరిశీలించనున్నారు. ఆమేరకు గురు వారం కోట మండల తహసీలార్ పరిశీలించారు. జయజయరావు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన వారిపేర్లను జాబితాలో చేర్చడం జరుతుతందన్నారు.అలాగే 18 సంవత్సరాల నిండిన కొత్త ఓటర్ల ను గుర్తించి నమోదు చేయడంతో పాటు వివాహం లేదా ఇతర కారణాల వల్ల నివాసం మారిన వారికి ఓటును కొత్త ప్రాతానికి బదిలీ చేసి అవకాశం కల్పిస్తామని వివరించారు. ప్రతి వ్యక్తికి ఒకే చోట ఒకే ఓటు ఉండాలని ఉద్దేశ్యంతో రెండు చోట్ల నమోదు చేసుకోవడం చట్టరిత్యా నేరమని అలాంటి సందర్భల్లో క్రిమినల్ కేసుల నమోదై అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అప్రక్రియను అత్యంత పారదర్శంగా నిర్వహిస్తున్నామని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధు లతో బాగస్వామ్యంతో ఇంటింటికి సర్వే పారాలను బిఎల్ఓలు అందజేస్తున్నారని పేరొన్నారు.సెప్టెంబరు 22 నాటికి ఈమ్మొం ప్రిక్రయ పూర్తివుతుందని మండల యంత్రాంతో కచ్చితమైన నమ్మకమైన సమగ్ర ఓటర్ల జాబితాను రూపొందిచేందుకు అన్న చర్యలు తీసుకుంటమని తహిసీల్దార్ జయజయరావు చెప్పారు.

## బెటర్మెంట్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ వశిష్ట



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త** :ఇంటర్‌మీడియట్ బెటర్మెంట్ ఫలి తాలలో కాలి పుల్లారెడ్డి నగర్‌లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల వి ద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోటసురేంద్రరెడ్డి గురువారం మాట్లాడుతూ కళాశాల స్థాపించిన మొదటి ఏడాది నుంచి కావలి పట్టణంలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల అని తెలిపారు. క్రమ తప్పకుండా గత ఐదు సంవత్సరాలుగా బెటర్మెంట్ పరీక్ష ఫలి తాల్లో కూడా టౌన్ ఫస్ట్ సాధించడం జరిగిందన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో కె.శ్రీజ 467, ఎస్‌కె.హానీసాబేగం 467, సిహెచ్ దేవిక 466, సిహెచ్ హాసిని 466, ఎస్‌వి సంహిత 465, ఎ.కారుణ్య తన్మయి 465 మార్కులు బైపిసి విభాగంలో వై.సురేలి డేనియల్ 450, ఎ.అక్షయ 450 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించడం జరిగిందన్నారు. అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించడం జరిగింది.

## రాజీతో వివాదాలు సామరస్య పరిష్కారం

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వై. జె. పద్మశ్రీ**




**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త - వైద్యం** రాజీతో వివాదాలు సామరస్య పరి ష్కారం అవుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వై.జె. పద్మశ్రీ పేర్కొన్నారు. గురు వారం జిల్లా కోర్టు భవనం నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వై. జె. పద్మశ్రీ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో పెండింగ్లో ఉన్న రాజీ పడదగ్గ కేసుల నిమిత్తం మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల సామరస్య పరిష్కారం కొరకు మన నెల్లూరు నందు నిర్వహిస్తున్న సమాధాన్ సమరోహ్కార్యక్రమంకు జిల్లా కోర్టు ఛాంబర్ నందు రాపూర్ పరిధిలోని తెలుగుగంగా ప్రాజెక్టు కండలేరు జలాశయం భూ సేకరణ వివాదాలు పరిహారం నెల్లూరు జిల్లా రాపూర్ మండలం శతాబ్దాల క్రితం కండలేరు జలాశయ ముంపు కోసం సేకరించిన భూములకు సంబంధించిన వివాదాలు ప్రస్తుతం కోర్టు పరిధిలో, జిల్లా యంత్రాంగం వద్ద వివిధ దశలో నడుస్తున్నాయి ఈ విషయానికి సంబంధించిన తాజా వార్త సారాంశం మార్కెట్ విలువ పెంపు పరిహారం పెంపు డిమాండ్ వీటి కోసంగా ఈరోజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తెలుగు గంగ ప్రాజెక్టు వంశీకృష్ణ,ఆర్డీవో ఆఫీస్ నందు నిర్మలానంద బాబు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ ఎంసత్య ప్రకాష్, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్కే షమీం, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ డివిజనల్ మేనేజర్ సాయి జోష్న, బార్ ప్రెసిడెంట్ అయ్యప్పరెడ్డి, జిల్లా కోర్టు గవర్నమెంట్ లీడర్ సిహెచ్ శ్రీహరి,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో అవినీతి - కూటమి హయాంలో అభివృద్ధి

**మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హయాంలో 3 కోట్లతో అభివృద్ధి**



**బుచ్చి జూన్ 18 ప్రభాతవార్త** మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హ యాంలో పెనుబల్లిలో చేసింది అభివృద్ధి కాదని అవినీతి అని గ్రామ టిడిపి అధ్యక్షు లు మహేంద్ర విమర్శించారు. గురువారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు సచివాలయం బిల్డింగ్ 60 లక్షలతో కట్టామని చెబుతున్నారు. అది కరెక్టకాదు 40 లక్షల రూపాయాలతో నేర్మించారు. దానికి సంబం దించి కాంట్రాక్టర్‌కి 2 లక్షలు పెండింగ్‌లో ఉంటే మాప్రభుత్వం ద్వారా ఇచ్చామని ఆయన తెలిపారు. నాడు- నేడు పనులు తూతూ మంత్రంగా చేసి లక్షల రూపాయాలు అప్పట్లో చేసిన వారు దోచుకున్నారని విమర్శించారు. మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వచ్చిన తరువాత ఆమె సొంత నిధులతో కాలువలు పూడిక తీయించారు. వికలాంగులకు ట్రైసెకిళ్ళు అందజేశారు.గుడి నిర్మాణానికి ఆమె సొంత నిధులు అందజేశారు. మీరు తిప్పపైన ట్యాంకు పడదోస్తే ఆమె తిప్పపైన 30 లక్షలతో ట్యాంకు కట్టించి కొద్ది రోజులలో గ్రామ ప్రజలకు త్రాగునీరు ఇవ్వబోతున్నారు. అలాగే అరుంధతీయ వాడలో ట్రైనేజి నిర్మాణం చేయించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎంతో మందికి సహాయం చేశారు. అభివృద్ధి అంటే మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేసింది మీరు చేసింది అవినీతి అని ఆయన తీవ్రంగా విమర్శించారు. దొరువు కాలువ పూడికతీ యించారు. 8 లక్షల 80 వేలతో బ్రిడ్జి నిర్మాణం చేశారు. త్వరలో నీరు తగ్గిన తరువాత దానిని ప్రారం భిస్తారు. గిరిజనుల కల 20 లక్షలతో గుడి మంజూరు చేయించారు. మా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 2 సంవత్సరాలలో 3 కోట్లుతో అభివృద్ధి చేశారు. వైసిపి హయాంలో అనీల్ అనే వ్యక్తిపైన ఒకే కేసులో రౌడి షిట్ ఓపన్ చేయించారు . మీరు చేయలేని పనులు మా ఎమ్మెల్యే చేస్తే మీరు ఓర్వలేక పోతున్నారు. సాల్మాన్‌పురంలో మీరు చేయలేని పనిని మా ఎమ్మెల్యే చేశారు. స్మశాన వాటికను ఏర్పాటు చేశారు. అభి వృద్ధి అంటే కూటమి ప్రభుత్వంలో జరిగింది అది గుర్తు పెట్టుకోండి. మా ఎమ్మెల్యేపైన మీరు వ్యక్తి గత విమర్శలు చేయడం సబబుకాదు. మీరు రాజకీయ విమర్శలు చేయండి అంతేకాని వ్యక్తిగత విమర్శలు చేయ డం సబబుకాదు. పెనుబల్లిలో కూటమి హయాంలో మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి 2 సంవత్సరాలలో ఉ హించని అభివృద్ధి చేసి పేద ప్రజల్ని ఆదుకుంటున్నారని ఆయన పేర్కున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓడా పెంచలయ్య, టిడిపినాయకులు పాల్గొన్నారు.

## విడుదలైన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు



**నెల్లూరు,జూన్19 ప్రభాతవార్త-విద్య** గురువారం ఇంటర్ అడ్వాన్స్ సప్లి మెంటరీ ప్రథమ , ద్వితీయ సంవ త్సరం ఫలితాలు బోర్డు విడుదల చేసింది. కాగా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాకు 6వ స్థానం లబించగా ద్వీతీయ సంవ త్సరం ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాకు 4వ స్థానం లబించింది. ఈ సం దర్భంగా స్థానిక ఆర్ఐఓ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్య వేక్షణ అధికారి, పరీక్షల నియంత్రణ అధికారి (ఆర్ఐఓ) టి.వరప్రసాదరావు మాట్లాడుతు ప్రథమ సంవత్సరం విద్యార్దులు 4756మంది ఈ పరీక్షలకు హాజరు కాగా వారిలో 1998మంది ఉతీర్ణత సాధించగా 42శాతం ఉతీర్ణ తతో జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ద్వీతయ సంవత్సరం విద్యార్దులు 4358 మంది హాజరు కాగా అందులో 2788మంది ఉతీర్ణత సాధించారని, 64శాతం ఉతీర్ణతతో జిల్లా రాష్ట్రంలో 4వ స్థానాన్ని కైవశం చేసుకుందన్నారు. అలాగే నేడు విడుదలైన ఫలితాలతో సంసృప్తి చెందిన విద్యార్దుల కోసం బోర్డు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రీ కౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ.260 , రీ వెరిఫికేషన్ కోసం రూ.1300 చెల్లించాలన్నారు. దరఖాస్తులను నేటి నుండి ఈనెల 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఒంగోలు ఎస్‌జివిఎస్ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా విజయోత్సవ సంబరాలను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన గురించి జరిగిన విజయోత్సవ సంబరాలను జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మం త్రులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్‌లు జ్యోతి ప్రజ్వలనతో అట్టహాసంగా ప్రారంభించారు. మంత్రులు వేర్వేరుగా మాట్లాడుతూ రెండేళ్లలో ప్రజలకు కల్పించిన నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించేలా విజయోత్సవాలు ఉన్నాయన్నారు.ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2.0, యువతకు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాలు లక్ష లాది కుటుంబాలకు భరోసా, ఆత్మవిశ్వాసం, ఆర్థిక బలాన్ని అందిస్తున్నాయని మంత్రులు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలుగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రతీకగా నిర్వహిస్తున్న విజయోత్సవ వేడుకల సందర్భంగా జలధార, జలహారతి, జల సురక్షా మాసం, రెండేళ్ల అభివృద్ధి లపై ఏవి లను లాంఛనంగా మంత్రులు ప్రారంభించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ రాజా బాబు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా, అన్నదాత అలాగే ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల విజయగాథలను ప్రతిబింబించేలా వివిధ శాఖల అధికారులు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను మంత్రులు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ విజయోత్సవ సంబరాల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు, కనిగిరి, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బి ఎన్ విజయకుమార్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. కె.రియాజ్, ఎపి మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచరిత, పిడిసిసి బ్యాంకు చైర్ పర్సన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటరావు, కల్చర్ కమీషన్ చైర్మన్ తేజస్విని, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నలుమూలల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దీంతో ఎస్ జివి ఎస్ కన్వెన్షన్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

## భయబ్రాంతులకు గురిచేసిన ఉరుములు మెరుపులు

**బిట్రగుంట జూన్ 18 ప్రభాతవార్త** బోగోలు మండలంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షం కురిసింది. పిడుగులమోతకు ప్రజలు భయభ్రాంతులయ్యారు. ముందుగానే విద్యుత్ సిబ్బంది అప్రమత్తమై విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో విద్యుత్ శాఖకు భారీ నష్టం తప్పింది.